జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన దినపత్రికలో
పుట్టినరోజు / ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు రూ. 500
కోర్టు నోటీసులు / పబ్లిక్/ కంపెనీస్ నోటీసులు రూ. 600
Contact : 8886022523, 9000621111, 9948725373

సంవుటి 9 సంచిక 149 హైదరాబాద్, ఆగష్టు 29 శనివారం 2026 8 పేజీలు వెల : 5.00

బంధాల బలానికి రాఖీ ప్రతీక..

రేవంత్, కేసీఆర్ శుభాకాంక్షలు

హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి : రాఖీ పౌర్ణమి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలు, ఆత్మీయ అనుబంధానికి రక్షాబంధన్ ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.

బంధాల విలువను చాటే పర్వదినం: రేవంత్‌రెడ్డి

రాఖీ పౌర్ణమి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు సీఎం రేవంత్‌రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తోబుట్టువుల మధ్య ప్రేమ, నమ్మకం, జీవితాంతం ఒకరికొకరు తోడుగా ఉండాలనే వాగ్దానానికి రాఖీ పండుగ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. కుటుంబంలో మధుర జ్ఞాపకాలను గుర్తుచేస్తూ బంధాల విలువను చాటిచెప్పే ఈ శుభదినం ప్రతి ఇంటా ఆనందం, ఆత్మీయతను నింపాలని ఆకాంక్షించారు. పవిత్రమైన రాఖీ బంధం ప్రజల జీవితాల్లో ప్రేమ, ఐక్యత, సామరస్యాన్ని మరింత బలోపేతం చేయాలని కోరుకున్నారు.

సహోదరత్వమే గొప్ప బంధం: కేసీఆర్

రాఖీ పౌర్ణమి సందర్భంగా బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అక్కాతమ్ముళ్లు, అన్నాచెల్లెళ్ల మధ్య ఉండే అపారమైన ప్రేమానురాగాలు, ఆప్యాయతలకు రక్షాబంధన్ సంకేతమని పేర్కొన్నారు. మానవ సంబంధాల్లో అత్యంత గొప్పదైన బంధం సహోదరత్వమని కేసీఆర్ అన్నారు. అక్కాతమ్ముళ్లు, అన్నాచెల్లెళ్ల అనుబంధం అజరామరమైనదని, భారతీయ కుటుంబ జీవన వ్యవస్థలో రాఖీ పండుగకు ప్రత్యేక సంప్రదాయం, విశిష్టమైన స్థానం ఉందని తెలిపారు. ప్రజలంతా ఒకరికొకరు తోడుగా ఉంటూ సోదరభావంతో మెలగాలని కేసీఆర్ ఆకాంక్షించారు. దేశ ప్రజలంతా ఎల్లప్పుడూ సౌభ్రాతృత్వంతో జీవించినప్పుడే భారతీయ సంస్కృతి ప్రతిపాదించిన 'చసుదైక కుటుంబం' భావన పరిపూర్ణంగా పరిఢవిల్లుతుందని ఆయన పేర్కొన్నారు.

రేవంత్ నివాసంలో రాఖీ బంధం

- సీఎం నివాసానికి వెళ్లిన మంత్రులు సురేఖ, సీతక్క
- రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపిన మహిళా ప్రతినిధులు, విద్యార్థినులు
- విద్యార్థినులతో ఆప్యాయంగా ముచ్చటించిన సీఎం

హైదరాబాద్, ప్రజాపాలన : క్రమశిక్షణచర్యలకు అడుగులు పడుతున్న వేళ మంత్రి కొండా సురేఖశుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బంగారు రాఖీ కట్టారు.. రక్షాబంధన్ పర్వదినం సందర్భంగా ఆమె ఉదయమే సీఎం ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపి రాఖీ కట్టారు. ఆమెతో రేవంత్ ఆప్యాయంగా మాట్లాడి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మంత్రి సీతక్క, కూడా సీఎం నివాసంలో జరిగిన కార్యక్రమంలో రాఖీ కట్టి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

సీఎం రేవంత్‌రెడ్డికి రాఖీ కట్టిన మహిళా ప్రతినిధులు..

అలాగే, తెలంగాణ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ గద్వాల విజయలక్ష్మి, కమిషన్ సభ్యులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, బ్రహ్మకుమారీస్, మహిళా కాంగ్రెస్ నాయకులతో పాటు మలక్‌పేటలోని ప్రభుత్వ బాలికల అంధుల ఉన్నత పాఠశాల విద్యార్థినులు ముఖ్యమంత్రికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. రక్షాబంధన్ పర్వదినం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మహిళా ప్రతినిధులు, విద్యార్థినులతో ఆప్యాయంగా ముచ్చటించారు. రాఖీ కట్టిన అనంతరం వారికి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మలక్‌పేట ప్రభుత్వ అంధ బాలికల పాఠశాల విద్యార్థినులు ముఖ్యమంత్రికి రాఖీ కట్టడం కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థినులతో సీఎం ఆప్యాయంగా మాట్లాడి వారి చదువులు, అవసరాల గురించి తెలుసుకున్నట్లు సమాచారం.

రాఖీ పండుగ వేళ స్కూల్ పిల్లలతో సరదాగా గడిపిన ప్రధాని మోదీ

న్యూఢిల్లీ: ప్రజాపాలన :రాఖీ పండుగ నేపథ్యంలో స్కూల్ పిల్లలతో ప్రధాని మోదీ రాసేపు సరదాగా గడిపారు. ఢిల్లీలోని ఆయన అధికార నివాసం 7, లోక్ కల్యాణ్ మార్గ్‌లో ఆ సంబరాలు జరిగాయి. చిన్నతనంలో మీరెటువంటి కలలు కన్నారని పిల్లలు ప్రధాని మోదీని అడిగారు. ఆ ప్రశ్నకు మోదీ సరదాగా సమాధానం ఇచ్చారు. మీ అందరిలో కలువాలని ఆయన నవ్వుతూ జవాబు ఇచ్చారు. చిన్నారులతో మాట్లాడుతున్న వీడియోను రిలీజ్ చేశారు. మోదీ వారికి షేక్ హ్యాండ్ ఇచ్చారు. హైన్ చేతులతో కుర్రాళ్ల తరహాలో విషెస్ చేశారు. ఇన్‌స్టాగ్రామ్‌లో మోదీ ఆ రీల్‌ను షేర్ చేశారు. చిన్నారులను ఆయన దీవించారు. రక్షాబంధన్ గ్రీటింగ్స్ కూడా ఆయన తెలిపారు. ప్రేమ, ఆప్యాయత, నమ్మకం గురించి ఆయన చెప్పారు. రాఖీ పండుగ మీ జీవితాల్లో సంతోసాన్ని, సౌభాగ్యాన్ని, విజయాన్ని అందించాలని కోరుతున్నట్లు మోదీ పేర్కొన్నారు.

పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డామని భావిస్తున్న తెలంగాణ ప్రజలు: ఎంపీ ఈటల

హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి : తెలంగాణలో కేసీఆర్ పాలనలాగానే.. రేవంత్ రెడ్డి పాలన కూడా ఉందని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. రేవంత్ రెడ్డి పాలనతో పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డామని రాష్ట్ర ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. శుక్రవారం తెలంగాణ సెక్రటేరియట్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుతో ఎంపీ ఈటల రాజేందర్ భేటీ అయ్యారు. అనంతరం సెక్రటేరియట్ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ.. కేంద్రం బదు కిలోల సన్న బియ్యం ప్రజలకు ఇస్తున్నా.. ప్రధాని మోదీ పోటో వేయడం లేదని మండిపడ్డారు. ఎవరి జాగీరని మీ ఫొటోలు వేసుకుంటున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంలోని నేతలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ.. యూఎస్, యూరప్ వెళ్లి.. భారత్‌లో మత కల్లోలాలు జరుగుతున్నాయని అంటారని విమర్శించారు. లుంబిని పార్క్, గోకుల్ చాట్ వద్ద ఎవరి హయాంలో బాంబులు పేలాయని కాంగ్రెస్ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. సీఎం రేవంత్.. దేశ రాజధాని ఢిల్లీకి వచ్చి మీ ఆశీర్వాదంతోపాటు మీ మద్దతు రావాలంటారని వ్యంగ్యంగా అంటారని తెలిపారు. ఇక్కడికి వచ్చి అదే సీఎం రేవంత్.. ప్రధాని మోదీపై విమర్శలు గుప్పిస్తారని పేర్కొన్నారు. మోదీ దేశానికి ప్రధాని రాబట్టే రాష్ట్రానికి ఇన్ని రహదారులు, రైల్వే అభివృద్ధికి నిధులు వచ్చాయని ఎంపీ ఈటల వివరించారు. రాష్ట్రాల అభివృద్ధిలోనే దేశాల అభివృద్ధి ఉందని మోదీ అంటారని గుర్తు చేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేంద్ర ప్రభుత్వం మాకెంటి ఇచ్చేదని అన్నారన్నారు. అలాగే ప్రధాని మోదీ ఏ ముఖం పెట్టుకుని వస్తున్నారని కేసీఆర్ ప్రశ్నించిన విషయాన్ని గుర్తు చేశారు. అసలు దేశ ప్రధాని మోదీని టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కేర్ చేయలేదన్నారు. అలా చేయడం రాష్ట్రాలకు మంచిది కాదని.. అరిష్టమని ఆయన తెలిపారు. తెలంగాణలో ఇందిరమ్మ కమిటీలు వేసి పార్టీ నాయకులకు కేటాయించుకుంటున్నారని మల్కాజ్‌గిరి ఎంపీ విమర్శించారు. మీ తాత జాగీరు కాదు అలా చేయడానికి అంటూ కాంగ్రెస్ నేతలపై నిప్పులు చెరిగారు. ఇందిరమ్మ ఇళ్లపై కేంద్రానికి ఎలాంటి వివక్షత లేదన్నారు. మూడు సంవత్సరాలలో రాష్ట్ర ప్రభుత్వం అడిగిన దాని కంటే రూ.100 కోట్లు అధికంగా కేంద్రం ఇచ్చిందన్నారు. మెట్రో

ఫేజ్ -1, ఫేజ్ -2 కు కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. హైదరాబాద్ చుట్ట పక్కల గ్రామాలను కూడా కలిపారని చెప్పారు. కానీ వాటిని పట్టించుకోవట్లేదని విమర్శించారు. రైల్ ఓవర్ బ్రిడ్జ (ఆర్ఓబీ), రైలు అండర్ బ్రిడ్జ్ (ఆర్‌యూబీ) సరుపాయం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వీటి నిర్మాణం చేయాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్‌ను కలిసి విజ్ఞప్తి చేశామన్నారు. కేంద్రం సహకరిస్తుందని.. కానీ రూపాయి ఇవ్వక పోయినా రాష్ట్ర ప్రభుత్వం సహకారం కావాలని కేంద్ర మంత్రి వివరించారని ఎంపీ ఈటల ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ అంశంపై తెలంగాణ సీఎస్‌ను కలిసి మాట్లాడానని రేవంత్ తెలిపారు. హైదరాబాద్‌లో అర్బన్, రూరల్ హౌసింగ్ స్కీం పనులు వేగంగా చేయాలని సీఎస్‌ను కోరినట్లు ఎంపీ ఈటల వివరించారు. రైల్వే పెద్ద టెండర్లలో పాల్గొని నగదు తీసుకుంటున్నారని.. కానీ చిన్న చిన్న టెండరల్లో పాల్గొనట్లేదంటూ ఆయన అసహనం వ్యక్తం చేశారు. దీని వల్ల అభివృద్ధి కావడం లేదన్నారు. మేడ్చల్, మల్కాజ్‌గిరి రైల్వే స్టేషన్లకు అమృత్ పథకంలో భాగంగా రూ.22 కోట్లు కేంద్రం ఇస్తుందని అన్నారు. అన్ని రైల్వేస్టేషన్లు ఫేస్ లిఫ్టింగ్ చేయడానికి కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని చెప్పారు. మేడ్చల్, సికింద్రాబాద్ పరిధిలో గేట్ల వద్ద ఆర్‌వోబీ, ఆర్‌యూబీ నిర్మాణం జరుగుతోందని అన్నారు.

యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేవు: మంత్రి తుమ్మల

హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి : వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో పనిముట్లు ఖరారు చేశామని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. యాంత్రీకరణ సబ్సిడీ నిధులను నేరుగా రైతుల ఖాతాల్లోకి జమ చేస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం వ్యవసాయశాఖపై మంత్రి తుమ్మల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై మంత్రి దిశానిర్దేశం చేశారు. ఎంప్యానెల్ సంస్థల జాబితాను హేరా అధికారులు పరిశీలిస్తున్నారని తెలిపారు.

ఆ యాప్‌పై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి..

యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేవని మంత్రి స్పష్టం చేశారు. ఫెర్టిలైజర్ యాప్ సమస్యలను.. అదే రోజే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కేంద్ర ఫెర్టిలైజర్ యాప్‌పై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. కాంప్లెక్స్ ఎరువులకూ సబ్సిడీ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అన్నదాతలు యూరియాను అధికంగా వాడే పరిస్థితి మారాలని అన్నారు. ఆయిల్‌పామ్ సాగు విస్తరణలో వేగం పెంచాలని ఆదేశించారు. రైతులకు 2 నుంచి 3 రోజుల్లోనే ఆయిల్‌పామ్ మొక్కలు అందేలా చర్యలు తీసుకోవాలని నిర్దేశించారు.

ఆయిల్‌పామ్ మొక్కలను నర్సరీల్లో సిద్ధం చేయాలి..

డిమాండ్ ఎక్కువగా ఉన్న జిల్లాలకు మొక్కల సరఫరాలో ప్రాధాన్యం కల్పించాలని మంత్రి అన్నారు. లక్ష్యానికి రెండింతల ఆయిల్‌పామ్ మొక్కలను నర్సరీల్లో సిద్ధం చేయాలని సూచించారు. డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటును వేగవంతం చేయాలని ఆదేశించారు. 2600 రైతు వేదికలపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. 2 నుంచి 3 నెలల్లో రైతు వేదికలపై సోలార్ పనులు పూర్తి చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దిశానిర్దేశం చేశారు.

ఆ ఆస్పత్రిలో డ్యూటీ డాక్టర్ల గైర్హాజరుపై మంత్రి దామోదర్ సీరియస్

జహీరాబాద్, ఆగస్టు 28 ప్రజాపాలన ప్రతినిధి : జహీరాబాద్ ఏరియా ఆస్పత్రిలో డ్యూటీ డాక్టర్ల గైర్హాజరుపై తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనకు కారణమైన వారిపై విచారణకు మంత్రి ఆదేశించారు. బాధ్యులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని హుకుం జారీ చేశారు. ఈ మేరకు జహీరాబాద్ ఏరియా ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యుల కొరత, డ్యూటీ డాక్టర్ గైర్హాజరు, ప్రైవేట్ డాక్టర్‌తో చికిత్సపై మీడియాలో వచ్చిన కథనాలపై సంగారెడ్డి జిల్లా కలెక్టర్, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డా. క్రిస్టినా జెడ్ చొంగ్తుతో మంత్రి దామోదర్ మాట్లాడారు. ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి దామోదర్ హుకుం జారీ చేశారు.